# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 01 అక్టోబర్ 2024, పేజీలు 08


## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



5 లో

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి పట్టణం కన్నాలబస్తికి చెందిన బైరి కిరణకుమార్ తాను రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన ఇంటిలో వేరొకరు తమ సామాగ్రిని పెట్టి తన ఇంటిని వారి పేరిట మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కస్తూరి చిన్నబాబు తాను దివ్యాంగుడిని అయినందున తనకు 4



చక్రాల వాహనం మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల మండలం దొరగారిపల్లె గ్రామానికి చెందిన ముత్తె మల్లయ్య తాను కూరగాయల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, కూరగాయలను తరలించేందుకు తనకు ఆటో ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

మిగితా....5లో

## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, అలాగే సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అక్టోబర్ రెండో తేదీ గాంధీ జయంతి సందర్భంగా, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం





ముగింపు వేడుకలో గ్రామ, మండల స్థాయిలో అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 59 దరఖాస్తులు

### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు టౌన్,30సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణిలో వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీ దారుల నుండి 59 అర్జీలను స్వీకరించడం జరిగిందనీ,ఆయా శాఖల కు సంబంధించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని



అధికారులకు ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం నార్నూర్ మండలం జామడ గ్రామం ఆత్రం మారుతి కి వీల్ చైర్ అందించడం జరిగింది.అధికారులతో మాట్లాడుతూ అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఆయా శాఖల కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అర్జీల పై సమీక్షించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.సి. ఎన్నికల కొరకు అర్హత గల వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి ...జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్ :**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణ కొరకు కార్యచరణ ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని, అర్హత గల వారు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి కార్యచరణ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అర్హత గల వారు పట్టభద్రుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-18, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-19 ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని, అక్టోబర్ 16వ తేదీన మొదటి రిపబ్లికేషన్, 25వ తేదీన రెండవ రిపబ్లికేషన్ చేయడం జరుగుతుందని, నవంబర్ 6వ తేదీన నమోదు చేసుకునేందుకు ఆఖరి తేదీగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. నవంబర్ 20వ తేదీన నమోదు అయిన దరఖాస్తులను పరిశీలించి ముసాయిదా జాబితా సిద్ధం చేసి 23న ప్రచురించడం



జరుగుతుందని, 23 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, డిసెంబర్ 25వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించి సంబంధిత పత్రాలను పరిశీలించి 30వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాలకు జరుగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎం.ఎల్.సి. ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. వివరాల కొరకు, దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్లో / తహశిల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

సూర్య
మంగళవారం 01 అక్టోబర్ 2024

# భూమి లేక నిర్మాణం చేపట్టక

## - మండల కేంద్రంలో మరుగుదొడ్ల నిర్మాణం ఎప్పుడో..?

**తిర్యాణి,సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలో 29 గ్రామపంచాయితీలు ఉండగా ఆయా గ్రామాల ప్రజలు ప్రతి రోజు నిత్యవసరా పనుల కోసం, సరుకుల కోసం వస్తూపోతూ ఉంటారు. మండల కేంద్రం నుంచి కూడా ప్రయాణికులు సుదూర ప్రాంతాలకు వెళుతూ, వస్తూ ఉంటారు.



మండల కేంద్రంలోని స్థానిక కొమరం భీం చౌరస్తాలో మరుగుదొడ్లు లేక నిత్యం మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి శుక్రవారం మండలంలోని స్థానిక వారసంతా నిర్వహిస్తారు. ఆరోజు కూడా మహిళలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. గత ప్రభుత్వ ఆయాంలో డిఎంఎఫ్టి నిధుల నుండి సుమారు 5 లక్షల రూపాయలతో మరుగుదొడ్లు నిర్మించాలనీ స్థానిక పశువుల ఆస్పత్రి ఆవరణంలో భూమి పూజ నిర్వహించారు. కానీ నిర్మాణం చేపట్ట లేకపోయారు. ఈ మధ్యకాలంలో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రపోజల్ పంపగా (ఎస్‌బిఎం)స్వచ్ఛ భారత్ మిషన్ కింద 3 లక్షల నిధులతో మంజూరు అయ్యాయి. ఇందులో గ్రామపంచాయతీ నుండి 90, వేలు స్వచ్ఛభారత్ మిషిన్ ద్వారా రెండు 2 లక్షల 10, 000 అందించనున్నారు. అన్ని సక్రమంగా ఉన్నప్పటికీ కొమురం భీం చౌరస్తాలో భూమి లేక నిర్మాణం చేపట్టలేకపోతున్నారు.

### పాడుపడ్డ ప్రభుత్వ భవనాలను మరుగుదొడ్ల నిర్మాణానికి ఉపయోగించాలి


మండల కేంద్రంలో గల పాడుబడ్డ భవనాలైన హెల్త్ సెంటర్ భవనం ఆర్ఐ కోటర్ ను కూల్చివేసి అక్కడ ఆ స్థలాన్ని పశువుల ఆస్పత్రికి కేటాయించి, కొమరం భీమ్ చౌరస్తాలో ఉన్న పశువుల ఆస్పత్రి భవనాన్ని మరుగుదొడ్ల తో పాటు బస్టాండ్ సముదాయానికి ఉపయోగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### మహిళలు కాలకృత్యాలు తీర్చుకోవడం కష్టంగా ఉంది - కోట్నక జంగు బాయి, గుండాల మాజీ సర్పంచ్



నా పేరు జంగుబాయి మాది గుండాల గ్రామం ఏదైనా పనుల మీద మండల కేంద్రానికి వచ్చినప్పుడు మహిళలు కాలకృత్యాలు తీర్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి మహిళల మనోభావాలను కాపాడాలని కోరుతున్నాం.

### భూమి లేక నిర్మాణం చేపట్టలేకపోతున్నాం. - వేముల మల్లేష్ తిర్యాణి ఎంపీడీవో



తిర్యాని చౌరస్తాలో మరుగుదొడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు మ దృష్టికి వచ్చింది, దాంతో వెంటనే సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ప్రపోజల్ పంపం స్వచ్ఛ భారత్ మిషన్ కింద మూడు లక్షల నిధులు మంజూరయ్యాయి, చౌరస్తాలో భూమి లేక నిర్మాణం చేపట్టలేకపోతున్నాం. త్వరలో గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులతో మాట్లాడి భూమిని గుర్తించి,నిర్మాణాన్ని ప్రారంభిస్తాం.

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష.

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డు కల్తీపై,ఉద్యోగులలో అన్యమతస్తులు ఉంచడం కుట్రలో ముఖ్యుడు అయినా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను



డిమాండ్ చేస్తూ సోమవారం నిరసన దీక్ష చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రాజలింగు, కార్యదర్శి రమేష్, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ రఘునాథ్,బిజెపి సీనియర్ నాయకులు మున్నా రాజ్ సిసోడియ,తులా మధుసూదన్ రావు, రాష్ట్రీయ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ న్యాయవాది కొట్టే నట్టేశ్వర్, హిందూ ఉత్సవ సమితి సభ్యులు కర్ర కంటి రవీందర్ శ్రీనివాస్,ఆర్ఎస్ఎస్ నరసన్న, బాపన్న, బోయిని హరి, శంకర్, రమేష్,సతీష్ వేణు, అశోక్, రజనీష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదల ఆకలిని తీర్చుతున్న అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఆంజనేయులు

**లోకేశ్వరం,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని శివాలయంలో ఒక కార్యక్రమంలో మిగిలి పోయిన అన్నం,పప్పును ఫుడ్ భైంసా బ్యాంక్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు యం.ఆంజనేయులు సేకరించి అట్టి ఆహారాన్ని లోకేశ్వరం మండలంలోని దుర్గానగర్ లో ఉంటున్న దాదాపు 100 మంది నిరుపేదలకు అన్నదానం చేసి ఆకలి తీర్చడం జరిగింది.ఈ



సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మనదేశంలో అన్నం దొరకక ఆకలితో అలమటిస్తూ ఎందరో నిరుపేదలు చనిపోవడం జరుగుతుంది.కాబట్టి ఆహారాన్ని వృధా చేయవద్దని ఫంక్షన్లలో మిగిలిపోయిన ఆహారాన్ని వృధాగా పారవేయకుండా తమకు సమాచారం ఇస్తే అట్టి ఆహారాన్ని సేకరించి నిరుపేదలకు,అభాగ్యులకు అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ బ్యాంక్ చైర్మన్ ఆంజనేయులు, నరసింహ నగర్ తాండ తాజా మాజీ ఉపసర్పంచ్ ఆదే బలి రామ్,వార్డ్ మెంబర్ రాథోడ్ భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

### సార్లు మా సమస్యల్ని పరిష్కరించండి - రోడ్డు పై బైఠాయించి సమస్యలు తెలిపిన విద్యార్థులు

**కడెం,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పెద్దూర్ ప్రభుత్వ ప్రైమరీ



పాఠశాలలో ఇద్దరు టీచర్లను నియమించాలని,పాఠశాల ఆవరణ శుభ్రం చేయాలని,త్రాగునీటి వసతి కల్పించాలని పాఠశాల విద్యార్థులు,పిల్లల తల్లిదండ్రులు స్థానిక ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇద్దరు టిచర్లతో పాఠశాల సక్రమంగా నడుస్తున్న క్రమంలో ఇటీవల బదిలలో ఓ టీచర్ ఇక్కడి నుండి బదిలీపై వెళ్లడంతో ఇక్కడ ఉన్న ఒక్క టీచర్ సమయానికి రాక పాఠశాల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి బడిలోకి పాములు వస్తున్నాయని అన్నారు. త్రాగునీటి సౌకర్యం లేక మురికి నీళ్లు తగుతున్నమని, పాఠశాలకు కరంట్ సౌకర్యం లేక ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఏంఈఓ షేక్ హుస్సేన్ ఘటన స్థలానికి చేరుకుని సమస్యలు పరిష్కరించే విధంగ కృషి చేస్తానని తెలుపడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.





### అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్**

మండలం బాబాసాగర్ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న 7 అవులను ఒక బొలెరో వాహనాన్ని పట్టుకోవడం జరిగింది. బాబాసాగర్ గ్రామం నుంచి ఎలాంటి రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోని బొలెరో వాహనం సీజ్ చేసి జీశాన్ మాలిక్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎస్ఐ ఇస్లవత్ నరేష్ తెలిపారు.

### మహిళా శక్తి పథకం కింద మహిళలకు పెరటి కోడి పిల్లల మంజూరు

**తిర్యాని ,30సెప్టెంబర్, సూర్య మేజర్ న్యూస్**

మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు పెరటి కోడి పిల్లలు మంజూరు కాగా సోమవారం జంగు భాయ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు అందజేశారు ఈ సందర్భంగా ఏపిఎం సదానందం మాట్లాడుతూ. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహిళ శక్తి పథకం కింద ఎస్.ఎ జి మహిళలకు కోడి పిల్లలు మంజూరయ్యాయని తెలిపారు, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళా సంఘాల ద్వారా లోన్లను అందించి సంఘంలోని సభ్యురాలకు కోడి పిల్లలను అందరిని చేయడం జరుగుతుందని తెలిపారు. 20 మంది స్వయం స్వయం సహాయక సంఘాల మహిళలకు 1000 కోడి పిల్లలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు పార్వతి సిసిలు సంతోష్, ఇంద్ర, రాజ్ కుమార్, మహిళ తదితరులు పాల్గొన్నారు.



### ఏం ఈ వో కు ఘన సన్మానం

**ముధోల్,30సెప్టెంబర్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ మండల విద్యాధికారిగా రమణారెడ్డి ఇటీవలే బాధ్యతలను చేపట్టారు.దీంతో సోమ వారం కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో నాయ కులతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలాల్లో ఉ న్న పాఠశాలల విద్యాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని మండల వి ద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు కిషన్ పటేల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నజీమ్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, పతంగి కిషన్, మాజీ వార్డ్ సభ్యులు అజీజ్, పోతారెడ్డి, దిగంబర్, బాబ్ బాయ్, హయాజ్, నాగేష్ తదితరులు ఉన్నారు.



సూర్య



## బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్యకు సన్మానం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్ స్పెక్టర్ ఎన్ దేవయ్యను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తొంగల మల్లేష్ , కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఎం డీ గౌస్ లు మాట్లాడారు. కేసుల నమోదు తో పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు సత్వర న్యాయ సేవలందించడంలో ఇన్స్పెక్టర్ దేవయ్య




ఎంతో కృషి చేశారన్నారు. దీంతో రాష్ట్రస్థాయిలో బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు మూడో స్థానం దక్కడం అభినందనీయమన్నారు.రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకోవడం జిల్లాకు బెల్లంపల్లి పట్టణానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడెపు మహేష్, దాసరి రాజలింగు, ఆరకొండ మొండి, గుంపుల శంకర్, మొహమ్మద్ సాబీర్, మహమ్మద్ ఖదీర్ మహమ్మద్ అసలం తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన స్లేట్ విద్యార్థి

**జన్నారం, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 లో సోమవారం మంచిర్యాల్ బాలుర హై స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ లో జన్నారం స్లేట్ హై స్కూల్ 9వ తరగతి విద్యార్థి మనితేజ ఉమ్మడి ఆదిలాబాద్



జిల్లా జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థి మనితేజను హై స్కూల్ డైరెక్టర్ ఏనుగు రజిత, ప్రిన్సిపాల్ శిరీన్ ఖాన్, ఉపాధ్యాయులు అభినందించారు.

## సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ర్యాంకులో మొదటి స్థానం సాధించిన మైనారిటీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు

**భైంసా టౌన్,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో టీజీటీ సోషల్ స్టడీస్ బోధన చేస్తున్న పురిమిశెట్టి రవి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో నిర్మల్ జిల్లాలో సోషల్ స్టడీస్ ఉద్యోగాలలో మొదటి స్థానంలో నిలవడం జరిగింది.పురిమి శెట్టి రవి తండ్రి పురిమిశెట్టి నరేందర్ తానూర్ మండలం బెల్తారోడ గ్రామంలో వ్యవసాయం చేస్తూ ఉండేవారు.గతంలో నిర్వహించిన గురుకులాల పరీక్షలలో రాష్ట్రస్థాయిలోని జోనల్ వ్యవస్థలో సాంఘిక శాస్త్రం టీజీటీలో రెండవ ర్యాంకు సాధించి తెలంగాణ మైనార్టీ బాలుర పాఠశాలలో ఉద్యోగంలో చేరారు. అంతటితో విరామం తీసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ ఫలితాలలో సాంఘిక శాస్త్రం సబ్జెక్టులో 80% మార్కులు సంపాదించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పట్టుదలతో కష్టపడి చదివినట్లయితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని అన్నారు.ఈ సందర్భంగా రవిని మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఏ జబ్బర్,వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్,ఉపాధ్యాయులు మినహాజ్,సురేష్,అన్సర్, నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి,తదితరులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.



## రక్తపోటు,మధుమేహం వంటి వ్యాధులను నియంత్రణలో ఉంచుకోవాలి

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 8 డిస్పెన్సరీలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని డివిజనల్ సీ ఎం వో డాక్టర్ పి రమేష్ బాబు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ,



సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలందరూ, గుండెపోటు నివారణకు సంబంధించిన అంశాలపై, అవగాహన కలిగి ఉండాలని అలాగే ఎవరైనా ధూమపానం మద్యపానం అలవాట్లు ఉన్నట్లయితే మానుకోవాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఉండాలని అన్నారు.అలాగే శరీర బరువును అదుపులో ఉంచుకోవాలని, రక్తపోటు మధుమేహం వంటి వ్యాధులను, నియంత్రణలో పెట్టుకోవాలని గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా, ప్రతిరోజు మందులు వాడుతూ ఉండాలని, అలాగే సంబంధిత ఆసుపత్రుల్లో రెగ్యులర్గా చెక్ అప్ చేసుకుంటూ ఉండాలని అన్నారు.అనంతరం హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, వ్యాధి వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నివారణ చర్యలకు సంబంధించిన కరపత్రాన్ని జనరల్ మేనేజర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, డాక్టర్ వేదవ్యాస్, మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్ మున్సిపల్ పాలకవర్గ సమావేశం

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపాలిటీలో పాలకవర్గ సమావేశంను సోమవారం నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో, చైర్మన్ సురిమిళ్ళ వేణు అధ్యక్షతన, సమావేశ మందిరంలో 29 అంశాలపై, పలు అభివృద్ధి పనులపై, సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో, కమిషనర్ చిట్యాల సతీష్, వైస్ చైర్ పర్సన్ గేల్లు రజిత, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఆర్ఓ శ్రీనివాస్, ఏ ఈ మధు, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

నెన్నెల మండల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దండనాయకుల ప్రకాష్ రావు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా నెన్నెల మండల జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లి వారిని శాలువాతో సన్మానించి, వారు చేసిన సేవలను గుర్తుచేసిన టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి మరియు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్ల గౌడ్, డీసీసీ మెంబర్ దుర్గం బానేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకరి శ్రీనివాస్, శంకరయ్య, సంధ్యారాణి, తిరుపతి రెడ్డి, శివలింగం, రాజేష్, మరియు వివిధ మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## బాలికల ఆశ్రమ పాఠశాలలో గిరిపోషణ మిత్ర

### - రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

**వాంకిడి సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం గిరిపోషణ మిత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అనిమియా, హెచ్బి పరీక్షలు నిర్వహించారు. 60 మంది రక్త నమూనాలు సేకరించి ల్యాబుకు పంపించారు. రక్త హీనతకు గురి కాకుండా తీసుకోవాల్సిన



పౌష్టికాహారం, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే వైద్యురాలు సంగీత, హెచ్ ఈ వో రవిదాస్, ఫార్మసిస్ట్ సాగర్, ప్రమోద్, ఏఎన్ఎంలు రుక్మిణి, శాంతబాయి. హెల్త్ అసిస్టెంట్ భగవాన్దాస్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**కాగజ్ నగర్ టౌన్,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ పండుగ సందర్భంగా బుధవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.డిగ్రీ కళాశాలలోని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఈ




వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టత కలిగి ఉందని తెలిపారు.మన సంస్కృతి,సంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ద్వారా విద్యార్థులు మన యొక్క సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఉపాధ్యాయురాలు శాంతికుమారి మాట్లాడుతూ విద్యార్థులలో సాంస్కృతిక వికాసానికి ఇలాంటి ఉత్సవాలు దోహదం చేస్తాయని తెలిపారు.అనంతరం విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలు పేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.లక్ష్మీనరసింహం, అకడమిక్ కో ఆర్డినేటర్, డి.జనార్ధన్ అధ్యాపకులు శారద,రాజేశ్వర్,కృష్ణవేణి,విద్యార్థి సంఘాల ప్రతినిధులు సాయికృష్ణ,సాయి పాల్గొన్నారు.

## కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**జన్నారం, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల కంటి షష్టి చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న జన్నారం ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు చిలువేరి నర్సయ్యను సోమవారం ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ నాయక్ పరామర్శించారు. కంటికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని కంటికి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు నోముల రాజకుమార్, ముత్యం సతీష్, రజాక్, మౌలానా, హజార్, తదితరులు ఉన్నారు.



# 1/70చట్టాని విరుద్ధంగా భారీ అంతస్తు భవన నిర్మాణాలకు అనుమతులు

- అడ్డమైన వెంచర్లు వేస్తూ ప్లాట్ల రూపంలో విక్రయాలు
- భకాసురులకు కొమ్ము కాస్తున్న సంబంధిత అధికారులు
- హైడ్రా తరహా ఇంద్రవెల్లిలో హైడ్రా కావాలంటున్న ఆదివాసీలు

**ఇంద్రవెల్లి ,సెప్టెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**

అడవుల్లో ఆదివాసీలకే ఆస్తి హక్కు ఉండాలని నినాదంతో కేంద్ర



ప్రభుత్వం ఐదో షెడ్యూల్లో చేర్చి తెచ్చిన 1/70 చట్టానికి కొందరు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. మండలంలో ఆదివాసీల చట్టాలకు విరుద్ధంగా భారీ అంతస్తుల భవనాల నిర్మాణాలు, అడ్డమైన వెంచర్లు చేపడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు అంతరించిపోతున్న తెగలను కాపాడాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఆదివాసులకు రక్షణ కల్పించడం ఏమో కానీ గిరిజనేతరులకు మాత్రం కాసుల పంట పండిస్తుంది. చట్టాలను రక్షించాల్సిన అధికార యంత్రాంగమే అక్రమార్కులకు కొమ్ము కాస్తూ మామూలు మత్తులో తులుతున్నరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల ఏకంగా సర్వే నెంబర్లను తారుమారు చేస్తూ వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శలు లేవనెత్తుతున్నాయి. ఏజెన్సీ ఏరియాగా గుర్తించిన ప్రాంతంలో 1/70 వంటి చట్టం ప్రకారం గిరిజనులకు మాత్రమే భూములు పై సంపూర్ణ హక్కులుంటాయి. గిరిజనతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించడం కానీ హక్కులు కల్పించడం కానీ చేయకూడదు. ఒకవేళ గిరిజనేతరులు ఆయా స్థలాలను ఆక్రమించిన కొనుగోలు చేసిన అధికారికంగా వారికి ఎలాంటి హక్కులు ఉండవు. గిరిజన భూములు అన్యాక్రాంతం కాకుండా సంబంధిత అధికార యంత్రం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుతూ పరిస్థితిని సమీక్షించాల్సి ఉంటుంది. దీనిని అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతూ భూములను క్రయ విక్రయాల జరుపుతూ భారీ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. ఉన్నతాధికారులు దీనిపై విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలు, ఆదివాసుల భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంఘ నాయకులు కోరుతున్నారు.

## కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

- పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

**వాంకిడి సెప్టెంబర్ 30.సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను విజవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి పోటీలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని మండల కేంద్రంలో ఈ నెల 8 తేది నుంచి 12 తేది వరకు కబడ్డీ పోటీలు ఎ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.16 వేలు, రెండవ బహుమతి రూ.8 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు పూర్తి వివరాల కోసం 9705749712, 8008554318, 9666068889 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్. దుర్గం ప్రశాంత్. అనిల్. గణేష్. దాదాజీ. జయరాం. శివాజీ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోపాటు, క్రీడల్లో కూడా రాణించాలి

- జిల్లా ఎస్పీ గౌష్ అలం

**గుడిహత్నూర్, సెప్టెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**

క్రీడల వల్ల విశ్వాసం, నమ్మకం, క్రీడా స్ఫూర్తి అభివృద్ధి సాధ్యం అవుతుంది అని జిల్లా ఎస్పీ గౌష్ అలం అన్నారు.ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా యువత మరియు పోలీసు సత్సంబంధాలను మెరుగుపరిచేందుకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ను ఈరోజు గుడిహత్నూర్ మండలం ఆదర్శ పాఠశాల



నందు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ప్రారంభించడం జరిగింది. మొదటగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లా ఎస్పీకి డప్పు వాయిద్యాలు నడుమ ఘనంగా స్వాగతం పలికి వేదికపై ఆహ్వానించారు. మొదటగా క్రీడలకు సంబంధించి జెండాను ఆవిష్కరించి, గలిలోకి బెలూన్లను మరియు పావురాలను వదిలి క్రీడలను ప్రారంభించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ నందు ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామాలలోని యువత 50



జట్లలుగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణ కై, ప్రజల కొరకై విధులను నెరవర్తిస్తారని ఎలాంటి భయాందోళనలు లేకుండా పోలీసులతో మమేకం కావాలని తెలిపారు. యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి జాతీయస్థాయి పోటీలలో పాల్గొని ఎదగాలని జిల్లా ఎస్పీ తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఉన్న యువత యొక్క నైపుణ్యాన్ని, క్రీడలపై ఉన్న ఆసక్తిని వెలికి తీసేందుకే ఇలాంటి టోర్నమెంట్లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రంగంలోనూ విద్య మరియు ఆటల్లో ప్రతి ఒక్కరూ పోటీ తత్వాన్ని కలిగి ఉండాలని తెలిపారు. క్రీడలు ఆడటం వల్ల మానసిక శారీరక ప్రశాంతత మరియు యువతకు తమపై ఉన్న విశ్వాసం, నమ్మకం అధికమవుతుందని, క్రీడా స్ఫూర్తి అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదేవిధంగా ముఖ్యంగా ప్రస్తుతం యువత డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ బారిన పడకుండా ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతి, సోషల్ మీడియా యొక్క దుర్వినియోగం, గంజాయి యొక్క దుర్వినియోగం, గంజాయి వాడడం వల్ల భవిష్యత్తు మరియు ఆరోగ్యం పాడవుతుందని తెలియజేశారు. గంజాయి పై తమ మిత్రులకు మరియు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ క్రైమ్ ఎక్కువగా మొబైల్ ఫోన్ వినియోగించడం సోషల్ మీడియాలో గుర్తుతెలియని వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకోవడం వల్ల ఎక్కువగా జరుగుతాయని, ఇలాంటివి సంభవించినప్పుడు వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ - 1930 కు గాని, డయల్ 100 కు గాని సమాచారం అందించి సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ క్రీడలు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఆడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డిఎస్పి సిహెచ్ నాగేందర్, సిఐలు భీమేష్, రహీం భాష, ఎస్సైలు ఇమ్రాన్, తిరుపతి, నవీన్, శ్రీకాంత్, కళాశాల అధ్యాపకులు, పీఈటీలు, క్రీడాకారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునేవారు సమాజంలో కొందరే ఆ కోవలోకి కాంట్రాక్టర్ మాదాడి

**జన్నారం, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

సమాజంలో ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునేవారు కొందరు మాత్రమే ఉంటారు. అందులో మిషన్ భగీరథ ప్రముఖ కాంట్రాక్టర్ ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు గాంచిన మాదాడి పూర్ణచంద్రరావు అని చెప్పక తప్పదు. జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో పూర్ణచంద్రరావు పేరు తెలియని వారు లేరు చిన్న, పెద్ద, ఆడ, మగ, కుల మత తేడాలకు





రోటీ కూడా ఆలయంలో పూజలు చేస్తున్న పూర్ణచందర్ రావ్

అతీతంగా అందరిలోనూ పేరు ప్రతిష్టలు సంపాదించిన వ్యక్తి మాదాడి పూర్ణచంద్రరావు. మంచి మనసున్న మహామూర్తులు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతోపాటు అలాంటి వారికి తోడునీడగా నిలుస్తుండడం గమనార్హం. వెనక ముందు గుండేటి భూమి లేక జీవనం సాగిస్తున్న అనేక కుటుంబాల్లో తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. సహాయం చేసే వ్యక్తి రాజకీయాలతో సంబంధం ఉండదు. తాను సంపాదించే దాంట్లో నుండి ఇతరులకు సహాయం చేయడం లాంటివి జన్మనిచ్చిన తల్లిదండ్రుల బాటలో నడుస్తున్నానని 10 మంది కూర్చున్న వద్ద మాదాడి చెబుతున్న మాటలు. మండలంలో ప్రజలకు ఉపయోగపడే ఏ కార్యక్రమం చేపట్టిన అందులో పూర్ణచందర్ రావు సహాయం ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. సంవత్సరంలో వచ్చే పండుగలు బతుకమ్మ, వినాయక చవితి, దసరా, హోలీ వేడుకల సమయంలో లక్షల రూపాయలు ప్రజలకు చేరవేసి అందులో భాగస్వామిగా ఉంటారనే విషయం తెలిసిందే. అంతేగాకుండా మహనీయుల విగ్రహాల ఏర్పాటులో సైతం ఆయన సహాయం తప్పకుండా ఉంటుంది. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై కలుపుగోలుగా ఉంటున్న వ్యక్తి మాదాడిని మరచి పోవడం కుదరదని మండల ప్రజలు ఖరాఖండిగా చెబుతుంటారు. మౌనం మనసును, స్నానం దేహాన్ని, ధ్యానం బుద్ధిని, ప్రార్థన ఆత్మను, దానం సంపాదనను, ఉపవాసం ఆరోగ్యాన్ని, క్షమాపణ సంబంధాలను శుద్ధి చేస్తుంది. కరుగుతున్న క్షణానికి జరుగుతున్న కాలానికి అంతరించే వయస్సుకి మిగిలిపోయే జ్ఞాపకమే మంచితనం. మార్గాన్ని దాటేవాడే సమర్థుడు మార్గం చూపే వాడే నాయకుడు. చీకటి అయితే చంద్రుడు రాజు, తెల్లవారితే సూర్యుడు రాజు ఒక్కరోజే ఒకరిది కానప్పుడు అన్ని రోజులు మనవి ఎలా అవుతాయి. మనది కాని రోజు మౌనంగా ఉండాలి. ఇదే జీవితం, ఆపద సంపదలో వెన్నంటి ఉంటున్న వ్యక్తికి ఎప్పటికీ అండగా ఉంటూ ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నాగోబాను దర్శించుకున్న ట్రైకార్ చైర్మన్, ఎమ్మెల్యే

**ఇంద్రవెల్లి,సెప్టెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువుదిరిన ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా ఆలయంలో రాష్ట్ర ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ పిఠాధిపతి మెస్రం వెంకట్రావ్,ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు.అనంతరం మెస్రం వంశీయులు ఆలయ చరిత్రను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,మెస్రం వంశీయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

మంచిర్యాల జిల్లా చౌక ధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో దండేపల్లి మండలంలోని చింతలచెరువు, అయ్యవారికుంట, నల్లకుంట చెరువుల భూముల కబ్జాలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన చల్ల సత్తయ్య తనకు గ్రామ శివారులో ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూమిని కొందరు అక్రమంగా తమ పేరిట పట్టా మార్చుకొని రుణమాఫీ పొందుతున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామానికి చెందిన యాదనవేని పర్వతాలు తన తండ్రి పేరిట గ్రామ శివారులో గల భూమిని ఆయన మరణానంతరం తనకు తెలియకుండా తన తల్లి, తమ్ముడు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇట్టి భూమిలో ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎల్తపు శంకరయ్య తనకు గ్రామ శివారులో ఉన్న భూమి విస్తీర్ణం పట్టా పాస్ పుస్తకంలో తప్పుగా నమోదు అయిందని, ఈ పొరపాటును సవరించి నూతన పాసుపుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన పెరుగు శ్రీనివాస్ తనకు కులం, ఆదాయం ధ్రువపత్రాలు



ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన కనుకుంట్ల శంకరయ్య తనకు చెందిన మామిడి, టేకు చెట్లు కోమటిచేను చెరువు ముంపులో పోయాయని తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన దుర్గం బాపు తనకు చెందిన భూమికి సంబంధించి రుణమాఫీ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన జగన్నాథం తిరుపతి గ్రామ శివారులోని తన భూమికి హద్దులు నిర్ధారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మున్సిపాలిటీలోని అభినవ కాలనీ వాసులు తమ అనుమతి లేకుండా నిర్మించిన సెల్ టవర్ తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సింగరేణి క్వార్టర్ల కేటాయింపు

## పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**

ఉద్యోగుల అర్హత కేటగిరి పదవిని బట్టి క్వార్టర్లను కేటాయిస్తామని, కౌన్సిలింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని



మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు. సోమవారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలకు 90 క్వార్టర్ లు ప్రకటించగా, వీటికి 91 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, సీనియార్టీ ప్రకారం 26 మంది ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి, అక్రమాలకు తావు లేకుండా వారికి క్వార్టర్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం రవీందర్, ఐఈడి డిజిఎం రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు, రాజలింగు, పర్సనల్ విభాగం కార్యాలయ సిబ్బంది, ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 30 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు,



ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతీకి చెందిన బర్గే ముక్తాబాయి తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన మమ్మిడి జ్యోతి తన సదరం సర్టిఫికెట్ బ్లాక్ లిస్టులో పెట్టడం వలన దివ్యాంగ పెన్షన్ రావడం లేదని, పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం లక్ష్మీ నగర్ కు చెందిన దుర్గం శ్యామ్ రావు తమ కాలనీలో విద్యుత్ తీగలు వేలాడుతున్నందున విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సరి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్-టి మండలంలోని శివాపురం, పాతట్లగూడ, షేక్ అహ్మద్ గూడ గ్రామస్తులు తాము నిత్యవసరాలు తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని, తమ గ్రామంలో ఎఫ్. పి. షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం మాలిని గ్రామానికి చెందిన సుర్పం సంతోష్ తాను గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకుడిగా పని చేస్తుండగా తొలగించారని తిరిగి అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండలం మెట్లగూడ గ్రామానికి చెందిన ఎనగందుల సంజీవ్ తనకు పరుగు సేవల కింద ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన సల్మా బేగం తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం అడదాస్నాపూర్ గ్రామానికి చెందిన మడవి తుకారం తన భూమికి సంబంధించి సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన ఎండి. అహ్మద్ ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాదు,30సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్**



స్థానిక రణదివ్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ లను జిల్లా పాలనాధికారి రాజర్షి షా. అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా. పాలనాధికారి మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో 90 వేల రూపాయల ఆర్థిక సహాయంతో 300 స్కూల్ బ్యాగ్స్ పంపిణీ సందర్భంగా ఈ కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ద్వారా స్కూల్ బ్యాగ్స్, అతిథి భోజన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈ పాఠశాల లో విద్యా భోధన చాల బాగుందని, ఇదే స్ఫూర్తితో మంచి భోధన అందించి పదవ తరగతిలో పదికి పది ర్యాంకు సాధించాలని, దీనిద్వారా ట్రిబుల్ ఐటి లో సీటు సంపాదించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవచ్చని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టుల్లో వెనుకబడిన వారి పై దృష్టి సారించి విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీయాలని అన్నారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులకు ఎన్ఏఎస్ పరీక్ష నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థుల రైటింగ్,రీడింగ్, బేసిక్స్ పై దృష్టి సారించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వార మౌలిక వసతులు కల్పించడం జరిగిందనీ, మేజర్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతీ వారం పేరెంట్స్ మీటింగ్ జరగాలని, దసరా సెలవులు అనంతరం పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. మధ్యహ్నం భోజనం నాన్యమైనదిగా ఉండాలని మెనూ ప్రకారం అందించాలని ఉదయం రాగి జావ అందించాలని అన్నారు. అంతకుముందు స్వాగతం పాటతో కలెక్టర్ ను స్వాగతం పలికి జిల్లా పాలనాధికారి చిత్ర పటాన్ని సొంతగా తయారుచేసి విద్యార్థులు కలెక్టర్ కి అందించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ. ప్రణీత, ప్రధానోపాధ్యాయులు భూషణ్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ బండారి దేవన్న, నరేందర్, సెక్రటరీ సత్యనారాయణ , స్కూల్ అసిస్టెంట్ లక్ష్మణ్, పరిమళ నోరాణి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 01అక్టోబర్ 2024

## జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళా అధికారులు, స్వయం శక్తి సంఘాల మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మహిళలందరికీ కలెక్టర్ ముందస్తుగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ స్థాయి అండర్-18 కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో కాంస్య పతకంతో మెరిసిన మాటేగాం గ్రామబాలుడు



**భైంసా రూరల్,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని తిరుమల గార్డెన్స్ లో సెన్సాయ్ చుక్కా ధర్మరాజు జ్ఞాపకార్థం జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాష్యం ఉన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న భైంసా మండలం మాటేగాం గ్రామానికి చెందిన సూర్యవంశి సాయి.నాథ్ -గంగామణి దంపతుల కుమారుడు సూర్యవంశి నిహాల్ అండర్-18 కరాటే పోటీలలో తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని గెలుపొందడం జరిగింది.ఈ సందర్భంగా కరాటేలో కాంస్య పతకాం సాధించిన బాలుడిని భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్,పాఠశాల యాజమాన్యం,గ్రామస్తులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**భైంసా రూరల్,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం చుచుంద్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మల్ని పేర్చి నృత్యాలు,కోలాటాలు ప్రదర్శిస్తూ బతుకమ్మలను సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,సురేష్, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు అభినందనలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను ఉత్తమ హస్తకళల విభాగంలో బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డును స్వీకరించినందుకు గాను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారుల సమక్షంలో సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డును



స్వీకరించినందుకు అదనపు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అవార్డు సాధించేందుకు చేసిన కృషికి గాను ఆయనను అభినందించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అవార్డును సాధించేలా ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.కాగా సెప్టెంబర్ 27 వ తేదీ అంతర్జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీ లోని విజ్ఞాన భవన్ లో పర్యాటక రంగానికి సంబంధించి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అధ్యక్షతన జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చేతుల మీదుగా జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ అవార్డును అందుకున్నారు.

## పేకాటరాయుళ్లపై కేసు నమోదు

**సోన్, సెప్టెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.గోపి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్న సమయంలో న్యూ వెల్మల్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాల్వ ప్రక్కన న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ దొరికారని, డబ్బులు కాచి పేకాట,(మూడు ముక్కలు) ఆడుతుండగా సోన్ ఎస్సై కె. గోపి తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి 9790 రూపాయల నగదు, పేక ముక్కలను స్వాధీనపరచుకొని, వారి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై గోపి తెలిపారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న రామకృష్ణాపూర్ కు చెందిన సామాజిక విద్యావేత్త కట్కూరి వెంకటేష్

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సామాజిక విద్యావేత్త కట్కూరి వెంకటేష్ కి కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖచే ఆమోదం పొందిన హానరరీ డాక్టరేట్ అవార్డు కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు ఢిల్లీ లోని అశోక హోటల్ , చాణక్యపురిలో నిర్వహించిన నాలెడ్జ్ ఇస్ పవర్ సెమినార్ కార్యక్రమం నందు గత 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సేవ కార్యక్రమలకు గాను గౌరవ డాక్టరేట్ ఉత్తరప్రదేశ్ రిటైర్డ్ ఐజీ సత్యేంద్ర కెఆర్ సింగ్, సుప్రీమ్ కోర్ట్ న్యాయమూర్తి బన్వర్ సింగ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం లో బాలీవుడ్ హీరోయిన్ శిల్పాశెట్టి ,నేహా రాటి ఇండియన్ వెస్ట్రీలర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్,నర్సింగ్ యాదవ్, హానరీ డాక్టరేట్ కౌన్సిల్ చైర్మెన్ తపన్ కుమార్ రౌతరాయ్, ప్రాన్సిస్కో సర్దినా లోకసభ మెంబెర్లు,వివిధ రాష్ట్రల నుండి వచ్చిన అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.



## అవగాహన లేక కొన్ని కార్మిక సంఘాలు ఏఐటీయూసి పై బురద చల్లుతున్నాయి

### - ఏఐటీయూసీ యూనియన్ సెంట్రల్ సెక్రెటరీటీ అక్బర్ అలీ

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా ఆర్కే పీ ఓసీపీ నందు మైన్ లో ఏఐటీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ రామకృష్ణా అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మీటింగ్‌కు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ యూనియన్ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ పాల్గొని గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాల వివరాలను కార్మికులకు తెలియజేయడం జరిగింది. అలాగే పిట్ సెక్రటరీ





రామకృష్ణా మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాలవాటా గురించి కార్మికులలో అనేక సందేహాలు ఉండి ఎంతో ఆందోళన చెందుతున్నారు. దీని పైన అవగాహన లేని ఇతర కార్మికసంఘాలు అధికార పార్టీ సంఘం అయిన ఏఐటీయుసి యూనియన్ మీద తప్పుడు ప్రచారాలు చేస్తూ బురద జల్లుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా కంపెనీ కి వచ్చినటువంటి వాస్తవ లాభాలను వివరిస్తూ దానిలో కంపెనీ విస్తరణకి, కొత్త ప్రాజెక్ట్ లకు కొంత ఖర్చు ను తీసివేయగా మిగిలిన నెట్ ప్రాఫిట్ ను 10శాతం నుండి 33శాతం వరకు పెంచి కార్మికులకు సగటున 190,000/- రూపాయలు అక్టోబర్ 7వ తేదీన అందచేయడానికి ఏఐటీయూసీ యూనియన్ ఎంతగానో కృషి చేసిందని వివరించారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు 5000/- రూపాయలు లాబాల వాటా చెలించడానికి యూనియన్ కంపెనీ ని ఒప్పించడం జరిగింది అని తెలియజేశారు. అలాగే పిఎల్ఆర్ బోనస్ కోసం తేదీ సెప్టెంబర్ 29న ఢిల్లీ లో జరిగిన మీటింగ్ లో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు పాల్గొని దీపావళి బోనస్ గత సంవత్సరం కంటే ఎక్కువగా 93,750/- రూపాయలను ఇవ్వడానికి కంపెనీ ని ఒప్పించడం జరిగింది, ఈ కార్యక్రమం లో పిట్ సెక్రటరీ రామకృష్ణా, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రాజ్ కుమార్, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, రాజేశ్వరరావు, బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కలవాలా శంకర్, జగన్, లక్ష్మణ్, రాయమల్లు, శశి, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్మిస్తున్న వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని ఆపివేయాలి

### - తహసీల్దార్, ఎంపీడీఓ లకు వినతిపత్రం అందజేత

**పెంబి, సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని ఇటిక్యాల గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని ఆపివేయాలని ఇటిక్యాల గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం మండలం కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ లకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయాలు సేకరించకుండా ఇలాంటి తీర్మానాలు స్వీకరించకుండా వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపడుతున్నారని భవిష్యత్తులో దాని వల్ల గ్రామస్తుల మనుగడకు ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్త పరిచారు. గ్రామంలోని సర్వే నెంబర్ 6/2 లో గల ప్రభుత్వ భూమి నుండి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరస్తున్నారని వారిపై చర్యలు తీసుకొని వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్,గ్రామస్తులు ఎల్లయ్య, సమీ భేగ్,గణేష్, బీజేపీ నాయకులు గోవింద్ నాయక్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## .. విద్యార్థులతో భోజనం రాత్రి బస

**సిర్పూర్ టి సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్ :**

సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేశారు.జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే కాగ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల పాఠశాలను పరిశీలించి క్లాస్ రూం లల్లో ఫ్యాన్లు





లైట్లను పరిశీలించారు. విద్యార్థుల కు మూత్రశాలలు స్నానల గదులు కొరత ఉన్నాయని సంబధిత అధికారులకు వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంటే తహశీల్దార్ శ్రీనివాస్ ,ఎంపీడీవో ఏ టి డి ఓ ఖమర్ హుస్సేన్,సత్యనారాయణ ఏ పి ఎం దుర్గయ్య, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల నాయకులు

**ఇచ్చోడ సెప్టెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ మహమూద్ ఖన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎస్టి భాగానికి చెందిన స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొమరం కోటేష్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. మండల



అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి నియోజవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేషారావు చవాన్ మాజీ సర్పంచ్ నాగరావ్ మండల జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్ సీనియర్ కార్యకర్త షేక్ మహబూబ్ మధుకర్, కదం శివకాంత్ మేస్రం రెడ్డి, ఈశ్వర్,మురళి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద వస్తే అమ్మ అక్క అంటే నేనున్నా అంటాను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ

**జైనూర్ సెప్టెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బిడ్డల పెళ్లిల కోసం ఉన్నతంగా ఆలోచించి మహోత్తరమైన కల్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకువచ్చారని. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ అన్నారు సోమవారం ఆసిఫాబాద్ నియోజకవర్గం లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి చెక్కున పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఉపశమనం ఉంటుందని అన్నారు. కెసిఆర్ ఆలోచనతో కల్యాణ లక్ష్మి పథకం 50వేలతో మొదలై క్రమేపి 75 వేల నుంచి లక్ష 116 లు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలలో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద లక్ష 116 లతోపాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే డిసెంబర్ 9 తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతిని నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అక్షరలో ముందస్తు బతుకమ్మ పండగ



**ముధోల్, సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన ముధోల్‌లోని శ్రీ అక్షర పాఠశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ పండగను నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులకు సాంప్రదాయ పద్ధతులను అలవర్చి, పండగ పట్ల గౌరవాన్ని పెంచేందుకే ఈ వేడుకలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఆదివారం సెలవు రోజు రావడంతో వివిధ రకాల పూలను సేకరించి పాఠశాల ఆవరణలో అందమైన బతుకమ్మలను తయారు చేసి విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి మది నిండగా... బతుకమ్మ పూల పండుగను నిర్వహించడం జరిగింది. అంతకుముందు పాఠశాల ఆవరణలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించి అనంతరం ముధోల్ ప్రధాన విధుల ద్వారా కోలాటాలతో బతుకమ్మ పాటలపై నృత్యాలు చేస్తూ అనంతరం పెంటల చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు

## 30, పోలీసు యాక్ట్ అమలు

### - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**



శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అ న ు వ ు తి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## స్కూల్ అసిస్టెంట్,ఎస్జీటీ ఫలితాల్లో జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాదించిన మహిళా కానిస్టేబుల్ వీర్ల మౌనిక

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**



స్కూల్ అసిస్టెంట్, ఎస్జిటి పరీక్ష ఫలితాల్లో బెల్లంపల్లి పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వీర్ల మౌనిక జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. బెల్లంపల్లి మండలంలోని బూదాకుర్ద్ గ్రామానికి చెందిన రైతు వీర్ల మల్లయ్య - వజ్ర దంపతుల కూతురు వీర్ల మౌనిక పట్టుదలతో చదువుకుంటూ వస్తూ 2020 లో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించారు. స్వంత గ్రామంలో మొదట ప్రభుత్వ ప్రాథమికోన్నతపాఠశాలలో ప్రైమరీ చదువు కొన్నారు. ఇదే గ్రామంలో హైస్కూల్ 2010లో పదవ తరగతి వరకు, ఆ తర్వాత బెల్లంపల్లి పట్టణంలోని భారతి జూనియర్ కళాశాలలో సీ ఈ సీ ఇంటర్ వరకు, 2020-21లో బీఈడీ హైదారాబాద్ లో చదువు కున్నారు. ఈ ఏడాది జులై 20,22 తేదీల్లో జరిగిన స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పరీక్షలు రాసిన మౌనిక మంచిర్యాల జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు.

### తల్లిదండ్రులు,భర్త ప్రోత్సాహంతోనే చదువుకున్న

తల్లిదండ్రులు, భర్త సహకారంతోనే తాను పరీక్షలు రాసి జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించడం ఎంతో గొప్పగా ఉంది. తన సోదరుడు వీర్ల వినోద్ కుమార్ గ్రూప్ -2 పరీక్ష లో ఉత్తీర్ణత సాధించి ఎక్సైజ్ ఎస్సై గా ఉద్యోగం సాధించారు. మా సోదరున్ని స్ఫూర్తి గా తీసుకొని ఉపాధ్యాయ వృత్తి చేయాలనే సంకల్పంతో చదువుకొని ఉపాధ్యాయురాలి వృత్తిని చేపట్టబోతున్నాను. తాను పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి అదే ఒరవడి తో పట్టుదలతో చదువుకుని ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలుగా వృత్తిని చేపట్టబోతున్నాను ఇది నా జీవితంలో గొప్ప మలుపుగా భావిస్తున్నాను అని మాట్లాడారు.

## ప్రపంచ గుండె దినోత్సవ ర్యాలీని నిర్వహించిన గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**భైంసా టౌన్,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గుండె జబ్బుల అవగాహన ర్యాలీని బైంసా ఏరియా హాస్పిటల్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు నిర్వహించారు.ర్యాలీని ప్రారంభించిన ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ యు.కాశీనాథ్ మాట్లాడుతూ భారతదేశములో సంభవించే మరణాలలో 28% మరణాలు గుండె సంబంధించిన వ్యాధులుగా నమోదవుతున్నాయని కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన పండ్లు, కూరగాయలు,తృణధాన్యాలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని,ఉప్పు,చక్కెరను పరిమితం చేసుకోవాలని,క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని,బరువును అదుపులో పెట్టుకోవాలని,ఒత్తిడిని నియంత్రించుకోవాలని,తగినంత నిద్రపోవాలని,ధూమపానం,మద్యమును సాధ్యమైనంత వాడకూడదని,18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ బిపి ని ఆరు నెలలకు ఒకసారైనా పరీక్ష చేసుకోవాలని అన్నారు.అలాగే పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఫిర్ దౌజ బీన్ మాట్లాడుతూ గుండెకు సంబంధించిన పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తి ఉచితంగా పరీక్షలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,డాక్టర్ కలీం హెచ్ ఈ ఓ, నరేష్ హెల్త్ అసిస్టెంట్,కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్, సిబ్బంది,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



### నేర స్వభావం వీడి
## బాహ్య సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి
### - బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్



**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**
రౌడీ షీటర్లుగా పేరు మోపబడిన వారు నేర స్వభావాన్ని వీడి బాహ్య సమాజంలో సత్ప్రవర్తనతో మెలుగుతూ, మరల నేర కార్యకలాపాలకు పాల్పడకుండా గౌరవంగా జీవనం సాగించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ రౌడీ షీటర్లకు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ సూచనల మేరకు సోమవారం మందమర్రి పట్టణంలోని సిఐ కార్యాలయంలో మందమర్రి పోలీస్ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, నేరాలకు పాల్పడితే పీడి యాక్ట్ తో పాటు నగర బహిష్కరణ విధిస్తామని, లా అండ్ ఆర్డర్ కు ఎలాంటి విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో ఉన్నవారిపై రౌడీ షీట్ తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేరస్తులు తొందరపాటులో నేరాలకు పాల్పడటం మూలంగా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారని, రౌడీషీటర్లు తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మంచిగా మారాలని, లేని పక్షంలో రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను సైతం నాశనం చేస్తుందని తెలిపారు. డాక్టర్ పిల్లలు డాక్టర్లుగా, పోలీస్ అధికారుల పిల్లలు పోలీస్ అధికారులుగా అవుతున్నారని, రౌడీ షీటర్ల పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్తులుగా మారుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రౌడీ షీటర్లు తమ నేరప్రవృత్తిని మార్చుకోవడానికి అవకాశం ఇస్తున్నామని, ఇప్పటికైనా మారాలని, మారని పక్షంలో ఏం మాత్రం ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని, అదే సందర్భంలో వారు చేసే మంచి పనులు సైతం షీట్ లో నమోదు చేసి, వారు మారేందుకు అవకాశం ఇస్తామని, పూర్తిగా మంచిగా మారితే రౌడీ షీట్ తొలగిస్తామన్నారు. రౌడీ షీటర్లు గతాన్ని మరిచిపోయి బాధ్యత గల పౌరుడిగా జీవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళా కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదు

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**
కాంగ్రెస్ మెంబర్షిప్ డ్రైవ్ ను నిర్వహించాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు పిలుపు మేరకు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ల ఆదేశాల మేరకు మందమర్రి పట్టణంలో సోమవారం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆన్లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని మాట్లాడుతూ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తోందని, ప్రతి మహిళ కార్యకర్త 100 రూపాయల రుసుము చెల్లించి, మహిళ కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించాలని, ఈ సభ్యత్వం ఐదు సంవత్సరాల వరకు పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని, మహిళ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు అందుకు నిదర్శనమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సొత్కు సుదర్శన్, మంద భాస్కర్, కడారి జీవన్ కుమార్, బూడిద శంకర్, మాంకు రమేష్, బుర్ర ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పోచంపల్లి లక్ష్మీ, కళ, రమ, కవిత, ప్రసన్న, నాయకులు తూముల శ్రీనివాస్, రవీందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



### సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచండి !
### - సింగరేణి కాంగ్రెస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో
### హైదరాబాద్ లో కాంట్రాక్టు కార్మికులు ఆందోళన.

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిలో ఉన్న 25వేల మంది కాంటాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని, ఇ ఎస్ ఐ తక్షణం అమలు చేయాలి, పెండింగ్ సమస్యల పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి సి & ఎండి కి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు సోమవారం హైదరాబాదులోని స్టేట్ లేబర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు, కనీస వేతన జీ.ఓ లను తక్షణమే విడుదల చేయాలని, 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని , సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని స్టేట్ లేబర్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . అనంతరం హైదరాబాదులోని సింగరేణి భవన్ కు వెళ్లి సింగరేణి చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కి వినతి పత్రాలను సి & ఎండి లేక పోవడంతో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్‌కి అందించడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల బోనస్ రూ 5000 ఎటువంటి శత్రువులు లేకుండా ఓబి, నర్సరీలో కోల్ ట్రాన్స్ పోర్ట్ తో సహా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు అందజేయాలని, సింగరేణి యాజమాన్యం ఇఎస్ఐకి చెల్లించాల్సింది 6 నెలల అద్వాన్సును వెంటనే చెల్లించి ఇఎస్ఐ సదుపాయం వెంటనే ప్రారంభించాలని , 2022 లో జరిగిన ఒప్పందంలో పెండింగ్ ఉన్న అంశాలను అమలు చేయాలని,కన్వెయన్స్ డ్రైవర్లకు యాజమాన్యం చెల్లిస్తున్న వేతనాలను నేరుగా అందించాలని, నర్సరి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, తదితర సమస్యలపై వినతి పత్రాలను అందజేయడం జరిగింది.వినతి పత్రాల పై స్పందించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ సమస్యలను సీ&ఎం.డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు మహేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు, రవివర్మ రాజేష్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.



### సిపిఎం జిల్లా మహాసభలకు తరలిరండి

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**
అక్టోబర్ 29, 30న పోరాటాల గడ్డ మందమర్రి పట్టణంలో చేపట్టే సిపిఎం పార్టీ జిల్లా 3వ మహాసభలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహా సభలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి పిలుపునిచ్చారు. సోమవారం మందమర్రి పట్టణంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా సంకే రవి హాజరై మాట్లాడుతూ నిరంతరం సమస్యలపై పోరాటం చేస్తున్న ప్రజా పోరాటాల సారధి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాసభలు జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా సిపిఎం పార్టీ చేసిన పోరాటాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చేసిన పోరాటాలపై చర్చించి, భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. రాబోయే కాలంలో ప్రజల తరపున సిపిఎం చేసే పోరాట కార్యక్రమం రూపొందించేందుకు నిర్వహించు మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు హాజరై, విజయవంతం చేయడంతో పాటు మహాసభల విజయవంతానికి ఆర్థిక, సహాయ సహకారాలు అందించి, సిపిఎం చేసే పోరాటాలకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, పట్టణ నాయకులు మారపాక తిరుపతి, దూలం అంజలి, సిహెచ్ కుమార్ లు పాల్గొన్నారు.




### నర్సాపూర్(జి) మండల కేంద్రములో ప్రయాణికులకు
### గమ్యం ఆప్ గురించి అవగాహన సదస్సు

**నిర్మల్ సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్**
ఆర్టిసి నిర్మల్ డిపో ఆధ్వర్యములో డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆదేశాలమేరకు నర్సాపూర్(జి) మండల కేంద్రములో ప్రయాణికులకు గమ్యం ఆప్ గురించి అవగాహనా కలిపించడం జరిగింది. అర్హులైనా 35 మంది దివ్యాంగులకు ప్రయాణములో 50% రాయితీ తో గల బస్ పాసులను అందచేశారు. కార్యక్రమములో ఆన్ లైన్ రిజర్వేషన్ సిస్టమ్ ఇంచార్జ్ టి. వి.రమణ,సిర్గాపూర్ సాయారెడ్డి,కే.రమేష్ రెడ్డి,దివ్యాంగులు పాల్గొన్నారు.

### లాభాల వాటాపై అవగాహన లేక
# ఏఐటియుసి పై దుష్ప్రచారం
### - ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**
సింగరేణి కంపెనీ ఆర్జించిన వాస్తవ లాభాల వాటపై అవగాహన లేక కొన్ని కార్మిక సంఘాలు మాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎస్సిడబ్ల్యూసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మండిపడ్డారు. సోమవారం మందమర్రి ఏరియాలోని కేకే 5 గని పై, గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశంలో ముఖ్య అతిథిగా సీతారామయ్య పాల్గొని మాట్లాడుతూ 2009 నుండి 2024 వరకు వచ్చిన లాభాల వాటాపై ఏఐటీయూసీకి స్పష్టత ఉందని తెలిపారు. గతంలో గుర్తింపు సంఘంగా ఉన్న పది సంవత్సరాల కాలంలో ఏనాడు కార్మిక సమస్యలపై పోరాటం చేయకుండా, సింగరేణికి ఆర్థికంగా నష్టం చేసి, నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారని, సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఓటమిని తట్టుకోలేని టిబిజికేఎస్ యూనియన్ నాయకులు లాభాల వాటాపై అవగాహన లేక, ఏఐటీయూసీ పై కావాలనే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో నాలుగు జాతీయ కార్మిక సంఘాలతో ఆదివారం జరిగిన చర్చల్లో పివిఆర్ బోనస్ 93,750 రూపాయలు చెల్లించెందుకు ఒప్పందం కుదిరిందని, ఇది గత సంవత్సరం పివిఆర్ బోనస్ కంటే 8750 రూపాయలు అధికమని తెలిపారు. పెర్క్ పై ఐటి మినహాయింపు గురించి త్వరలో నిర్వహించే సమావేశాలలో చర్చిస్తామని, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గని కి చెందిన 30 మంది యువ ఉద్యోగులు సీతారామయ్య సమక్షంలో యూనియన్ లో చేరిన వారికి యూనియన్ కండువాలు కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శులు బానోతు నాగేశ్వర్ నాయక్, పి బానయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు విక్రమ్ సింగ్, వరప్రసాద్, కుమారస్వామి, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మర్రి కుమార్, కే శ్రీనివాస్ యాదవ్, నాయకులు మేకల సంతు, ప్రేమ్ లాల్, ఎస్ కొండయ్య, పారిపెల్లి రాజేశం, రాజేశ్వర్ రావు, భూక్యా రాజేందర్, చందు, కాసం సమ్మయ్య, ఉదరి శ్రీకాంత్, భూక్యా తిరుపతి, భగవాన్ రెడ్డి, ఓ శ్రీకాంత్, నక్క స్వర్ణలత, యు అనూష, కుంట ప్రవంతి లు పాల్గొన్నారు.

### జనక్ ప్రసాద్ కు ఐఎన్టియుసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో
### ఆత్మీయ సన్మానం

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్.**
రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్, ఐఎన్టియుసి నాయకుడి బి జనక్ ప్రసాద్ ను ఐఎన్టీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఐఎన్టీయూసీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం జనక్ ప్రసాద్ ను ఐఎన్టీయూసీ యూనియన్ కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసి, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను అందజేసి, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వంచే ప్రకటించేల కృషిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అసంఘటిత, సంఘటిత రంగాల కార్మికులకు న్యాయం జరిగేలా, వారికి కనీస వేతనాలు అమలు అయ్యేలా రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్ కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఐఎన్టీయూసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, పుల్లూరి లక్ష్మణ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.